# గగనానికేగిన గాన గంధర్వుడు
# మంగళంపల్లి బాలమురళీకృష్ణ






# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

డిసెంబర్ 2016

సంపుటి : 22 **264** సంచిక : 12




# భారత ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేసిన తొలి తెలుగు ప్రధాని పి.వి.నరసింహారావు

భారత ఆర్థిక వ్యవస్థ పతనావస్థలో ఉన్న విపత్కర పరిస్థితుల్లో ఉన్న కాలంలో భారత ప్రధాని పదవిని చేబట్టిన పి.వి. నరసింహారావు సంస్కరణా చికిత్సను చేసి, సుసంపన్న భారతదేశంగా తీర్చిదిద్దారు.

ఎక్కడో ఏదో చిన్న ఉద్యోగంలో మన్మోహన్ సింగ్‌ను రాజకీయాల్లోకి తీసుకుని వచ్చి, తర్ఫీదునిచ్చి తాను వెనుక ఉంటూ మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ఆర్థిక మంత్రిని చేసారు.

అనుభవ విజ్ఞుడైన మన్మోహన్ సింగును కేంద్ర ఆర్థిక మంత్రిగా నియమించి, వెనుక సారధ్యం వహించి, క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరింప చేసింది పి.వి. నరసింహారావేయని స్తుతించిన వారు అమెరికావారే!

ఆ సంవత్సరం ఒహియో రాష్ట్రంలో జరుగుతున్న 'తానా తెలుగు మహాసభలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన అమెరికా సెనేటర్ ప్రస్తుతించిన స్తుతి వాక్యాన్నే ఇక్కడ స్తుతిస్తున్నాను.

ఆ సమావేశంలో నేనుండి, ఈ మాటలను వినడం, ఇప్పటికీ నా వీనుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నది.

అనేక క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను సరిదిద్దడమే గాకుండా, ప్రపంచ పటంలో భారతదేశమును ప్రముఖ ఆర్థిక పరిపుష్టిగల దేశంగా ప్రతిబింబింపచేయడంలో ఆయన అసమాన, అమేయ, అద్వితీయ ప్రతిభకు మరే కాంగ్రెసు ప్రధానీ చేయలేదన్నది, నూటికీ నూరుపాళ్ళ సత్యం.

దేశ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలిరువురూ, పి.వి. నరసింహారావు సలహాలనే తీసుకునేవారు. ఆర్థిక సంస్కరణలు చేబట్టడంలో ఆయనకు మించిన వారులేరు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కూడా అనేకానేక భూ సంస్కరణలు చేసారు. ఆ సంస్కరణల ధాటిని తట్టుకోలేక, తమ, తమ ఆస్తులను సంరక్షించుకొనే నిమిత్తార్థం ఒకే కారులో భార్యభర్తలు వెళ్ళి, చట్ట పరంగా విడాకులు తీసుకున్నట్లు ప్రకటించి, ఆస్తులను కాపాడుకున్నారు.

ఇక్కారణంగా పి.వి. రాష్ట్రంలో పదవిని కోల్పోయే పరిస్థితిరాగా, ప్రధానమంత్రిణి ఇందిరాగాంధీ - రావును మహారాష్ట్రనుంచీ ఎం.పి.గా ఎన్నికయ్యేట్లు చేసారు. ఆయన ఎన్నికైన మహారాష్ట్ర నియోజిక వర్గ పట్టణాన్ని చూసాను. ఆ ప్రాంతాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేసారు. అనేకమందిని అక్షరాశ్యులుగా మారడానికి కృషిచేసారు. విద్యావ్యవస్థను పటిష్టం చేసారు. ఆర్థిక వనరులను తీర్చిదిద్దారు. పి.వి., తమ అందరి వాడేనను స్ఫూర్తిని కలుగచేసారు.

జవసత్వాలుడిగిన ఆ ప్రదేశంలో జీవనభృతి కలుగచేసారు.

భారతప్రధానమంత్రి పదవి ఆయనకు ఆషామాషీగా రాలేదు. దక్షిణాది వారికి దూరమైన పదవిని - అన్యదా శరణం నాస్తియనే సమయంలో దక్షిణాది వారికి ఆ పదవిని పి.వి. అధిష్టించారు. లేనిచో కేంద్రంలో కాంగ్రెసు తలలపై అక్షింతలు వేసి, ఇళ్ళకు పంపించేవారు.

పి.వి.ప్రధాని గాక పూర్వం కాంగ్రెసు పేరు భ్రష్టమైంది. ఒక ఎద్దులేని రెండెద్దుల బండి అయింది.

అలాటి సమయంలో దిగజారుతున్న మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం నిలబెట్టారు. ప్రతిపక్ష నాయకులైనటువంటి వాజ్‌పేయిలాంటి వారిని పి.వి. కలుపుకుని పోయారు. అతఃపూర్వం భారత ప్రధానులు తాకట్టుపెట్టిన నిధులూ విధులను పి.వి తిరిగి రాబట్టారు. కాంగ్రెసుకు పునర్వైభవం సిద్ధిం చింది. కృతజ్ఞతను చూపించవలసిన జాతీయపార్టీ కృతఘ్నుతతో పి.వి.కి అనేక యిబ్బందులు కలుగచేసింది. ఆరోగ్యబాధలూ, ఆర్థికబాధలతో ఆయన కృంగిపోయారు. చివరికి ఆయన పార్థివశరీరాన్ని కూడా ఢిల్లీలో ఉండనీకుండా చేసారు. అవమానాలను అవలీలగా భరించే ఆంధ్రనాయకులెవరూ స్పందించలేదు.

కోట్ల విజయభాస్కరరెడ్డి (నాకున్న జ్ఞాపకం) హైదరాబాదులో దహన సంస్కారములకు దక్షత వహించి, పి.వి.ఘాట్ ఏర్పడేట్టు చేసారు.

అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెసు ప్రభుత్వ పునర్వైభవం కొరకు కృషి చేసిన మేధావి, బహుభాషా కోవిదునికి మనం యిచ్చిన గౌరవాన్ని తలవంచుకునే స్థితికి దిగజార్చారు.

మహోన్నతమైన ప్రధానిగా స్మరిస్తూ, ఆంధ్ర వైభవానికి కారుకుడైనవానికి వాడవాడలా శిలావిగ్రహాలు నెలకొల్పని మన ఆత్మగౌరవం ఎంతటి నేతి బీరకాయను చేశామో, ఆత్మపరిశీలన చేసుకుందాం!



బుధజన విధేయుడు

**- గోటేటి శ్రీరామారావు**


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

# జై శ్రీమన్నారాయణ

గురువరేణ్యులు శ్రీమాన్ చినజజీయర్‌స్వామివారు అపరరామానుజులు. వివాహం చేసుకుని, పిల్లా పాపలతో సంసార జీవితం నెఱపవలసిన నవయవ్వన వయసులో, రామానుజులు జనించిన శ్రీ పెరంబదూరు వెళ్ళి, సన్యాస దీక్షను తీసుకున్నారు. త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్‌స్వామిగా కొత్త జీవితమును ప్రారంభించారు. ఆయన జన్మించిన గ్రామం తూర్పుగోదావరి జిల్లా ఆర్తమూరు. వేంకటాచార్యులు, అలిమేలు మంగమ్మల అనుంగుబిడ్డ కావడం వల్లనో యేమో పెద జీయర్‌స్వామి వారితో తిరుమల వెళ్లిన స్వామివారు, పెదజీయర్ స్వామివారు తలపెట్టిన స్వాధ్యాయమహాయజ్ఞంలో బృహద్భాధ్యత తీసుకున్నారు. మహాయజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం కావడంతో ఆయనకు సన్యాసం తీసుకోవాలనే తలంపు కలిగింది. మాధవసేవగా సర్వప్రాణికి చేయాలనెడి సంకల్పాన్ని ఆచరణలో పెట్టారు. తోటి ప్రాణికి సేవ చేయాలనెడి వజ్ర సంసకల్పం ప్రధాన కారణమైంది. చిత్తశుద్ధితో ఆయన చేసిన సేవా కార్యక్రమాలన్నీ విజయవంతమయ్యాయి. కులమత బేధాలు లేకుండా ఆయన చేస్తున్న కార్యక్రమాలకు, భక్తులందరూ ముగ్ధులయ్యారు. సమతామూర్తిగా అనేక కార్యక్రమాలు చేబట్టారు. గిరిజనుల పాఠశాలలను నెలకొల్పి వాళ్లను విద్యావంతులను చేసారు.

తొలిదర్శనంలోనే నేను వారి కృపావీక్షణములను పొందాను. వారి గీతప్రబోధనం, సామాన్యలకు సహితమూ 'భగవద్గీత అందుబాటులో చేయడం, వారి అకుంఠిత అవిశ్రాంత కృషినీ చూచి, వారి మంగళాశాసనసములతో ప్రముఖాంధ్రను ప్రారంభించాను. 22 ఏండ్ల క్రితం ప్రారంభించిన ప్రముఖాంధ్ర ప్రపంచ దేశాల్లోని తెలుగువారికి చేరువైందంటే వారి మంగళాశాసన ప్రభావమే!

వారి అరవై దీపావళి పండుగ కాన్తులు, 'ప్రముఖాంధ్ర'ను 22 దీపావళి వెలుగును కాంచే అదృష్టాన్ని విభాజింప చేసిందంటే స్వామి వారి మంగళాశాసనముల బలమే కారణం. శిరము వంచి, వారికి కృతజ్ఞాతాభివందనములు చేస్తూ వారి బోధనల్ను ప్రధానాంశంగా ప్రముఖాంధ్ర అరవై రెండు దీపావళులను దర్శించాలని ఆశిస్తోంది. సద్గురు శ్రీమాన్ చిన్నజీయర్ స్వామియే నమః





**సద్గురు**
**శ్రీమాన్**
**చిన్నజీయర్**
**స్వామియే**
**నమః**

# రామకథా స్మరణకర్త, గ్రంథకర్త, కర్తవ్య పాలకుడూ, దివి రాంబాబు

**॥కౌసల్యా సుప్రజా రామ, పూర్వా సంజా ప్రవర్తితే॥- నిత్యస్తుతి శోత్రుడైన శ్రీనివాసుని పాద సన్నిధిలో పుట్టాడు, పెరిగాడు. చెన్నయ్ సుబ్రహ్మణ్యుని సన్నిధిలోని విజయా ఆసుపత్రిలో ప్రధాన నిర్వాహకునిగా పెరుగుతున్నాడు!**

ఆస్తిక ధర్మక్షేత్రంగా, శ్రీనివాస నిత్యనివాసమైన శ్రీవారి పాదక్షేత్రంలో పుట్టాడు. శ్రీనివాసుని పాదసన్నిధిలోనే పెరిగాడు. అక్కడే సకల విద్యా పారంగతుడయ్యాడు. ఆంగ్లాంధ్ర విద్యలతో బాటు ఆర్య ధర్మ నీతి వైద్య శాస్త్రమును అధ్యయనం చేసాడు. ఔపోసనం పట్టాడు.

శాస్త్రాధ్యయానికి ఓ కాలపరిమితి ఉంటుందన్నట్లు గీత గీసుకున్నవాడు కాదు. నిత్య విద్యాభ్యాసనం చేస్తున్నాడు. అభ్యసించినది ఆచరణలో పెడుతున్నాడు.


మేలు తనపు వొడిలో నిరంతరమూ శ్రమించే మెలుకువతనాన్ని, మేధశ్శీలతనూ పసిగట్టే నాగిరెడ్డి దృష్టిలోపడి, విజయా హెల్తు సెంటర్ నిర్వాహకునిగా, నియమించబడి, నాగిరెడ్డి మిత్రుడూ, సలహాదారుడైన రమణారెడ్డి సునిశిత పర్యవేక్షణలో సుశిక్షణ పొందాడు. బృహత్సంత నిర్వహణను సమర్థవంతంగా చేస్తున్న కార్యశీలి కార్యదక్షుడు డి.రాంబాబు.

విజయాహెల్తు సెంటర్ విశ్వంలా విస్తరింపబడిన వైద్యాలయం. ఈ వైద్యాలయం నాగిరెడ్డిగారి కలల పంట. నిత్యమూ పచ్చతోరణాలు కట్టినట్లు పచ్చని వృక్షాలతో తీర్చిదిద్దబడింది, సహజ ప్రకృతీ వాతావరణంలో సమీకృతం కాబడిన ఈ వైద్యాలయమాన్ని ప్రారంభింపబడినప్పుడే - నాగిరెడ్డిగారు రాంబాబును ముఖ్యపదవిలో అభిషిక్తుణ్ణి చేసారు. ఆనాటినుంచీ ఈనాటి వరకూ జనరల్ మేనేజర్‌గా తన నిర్వహణా బాధ్యతలను మూడు దశాబ్దాలుగా రాంబాబు చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు. ఆయన సుదీర్ఘానుభవంతో అమెరికా మెడికల్ యూనివర్శిటీకి వైద్య విధాన సమర్పణాపత్రం సమర్పించారు. మలేషియా నుంచి పి.హెచ్.డి అందుకున్నారు. విజయా హెల్తు సెంటర్‌లో కాన్సెర్ విభాగం వెలుగొందేటట్లు కృషి చేసారు. 2003లో రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డా॥ రాజశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రిణి జయలలిత, చంద్రబాబు, ఎం. కరుణానిధి ప్రభృతుల ప్రశంసలను అందుకున్నారు. తన 3 దశాబ్దాల అనుభవంతో మెడికల్ డిక్షనరీ రూపొందించారు. జగత్పరమేశ్వరుడే చీఫ్ ఎగ్జిక్యూటివ్ అను గ్రంథాన్ని రచించారు. కొణిజేటి రోశయ్య, చంద్రబాబు వంటి ప్రముఖుల ప్రశంసలందుకున్న 'ఆత్మపరిశీలన' గ్రంథము రాంబాబు రచనల్లో చెప్పుకో తగ్గ గ్రంథము. రాంబాబు ఆంగ్లంలో రచించిన ఆసుపత్రి నిర్వహణ నిబద్ధత గ్రంథం రష్యను, చైనా భాషల్లోకి అనువదింపబడి అక్కడి వారి అభిమానాన్ని పొందదము ఒక్క రాంబాబుకే దక్కింది. ఇంతటి బహుముఖ ప్రతిభాశాలిగా గుర్తింపబడిన రాంబాబుకు జ్ఞాన పీఠం అవార్డు పొందే సకల అర్హతలూ ఉన్నాయ్. ఆ రోజు వస్తుందని ఆశిద్దాం; రాంబాబును ఆశీర్వదిద్దాం.

ఏంచి విచిత్రమో, అశ్వనీకుమారుల అనుగ్రహమోగాని- రాంబాబును చూస్తే 53 సం॥రాల వయసు వాడుగా కనిపించడు. 33 సం॥రాలవాడుగా కనిపిస్తాడు. శిరోజ ముంగురులను మూటగట్టితే శివుడే అనిపిస్తాడు. అరణ్యవాసంలోని అయోధ్యారాముడా అనిపిస్తాడు. దిష్టి దీయించుకో దివి రాంబాబూ! శుభమస్తు. దీర్ఘాయురస్తు. ●











**1. గవర్నర్ రోశయ్య గారు శుభాశీస్సులందుకుంటున్న దివి రాంబాబు**

**2. విజయా అధినేత బి. నాగిరెడ్డితో దివి రాంబాబు**

**3. అబ్దుల్ కలామ్‌తో రాంబాబు**

**4. తమిళనాడు ముఖ్యమంత్రిణి జయలలిత గారి శుభాశీస్సులందుకుంటున్న దివి రాంబాబు**

**5. ఆంధ్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాశీస్సులందుకుంటున్న దివి రాంబాబు**

# ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి, కవిసార్వభౌమ
# శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి



నన్నయ్య మహాకవిచే 'ఆంధ్రమహాభారతం' ఆంధ్రీకరణం ప్రారంభించిన రాజమహేంద్రవరంలోనే శ్రీపాద కృష్ణమూర్తిగారు వాల్మీకి రామాయణం ఆంధ్ర, మహాభారతం, భాగవతం, గ్రంధాలు మూడింటినీ ఒక్కరే ఆంధ్రీకరించారు.

1926 సం॥ములో 'కృష్ణభారతం' రచించారు. 1947 సంవత్సరం 'కృష్ణ రామాయణం" 1948 సం॥ములో 'శ్రీకృష్ణభాగవతము'లను ఆంధ్రీకరించారు.

మహాభారతం ఆంధ్రగ్రంధములను నన్నయభట్టు, తిక్కన, ఎర్రాప్రెగడలు ముువ్వురు కవులు ఆంధ్రీకరించగా, కృష్ణమూర్తి శాస్త్రిగారొకరే మూడు మహాగ్రంధాలను రచించడం మహత్తర విశేషం. ఇవి గాకుండా 98 పద్యకృతులు, 32 నాటకాలు, 5 శతకాలు, 85 గద్యకృతులు, 21 విమర్శగ్రంధాలు, 5 ప్రహసనాలు, 9 సంస్కృతశ్రీకగంధాలు రచించడం ఒక్క కవికి సాధ్యమా? సాటిలేని మేటి సత్తా ఒక శ్రీపాద కృష్ణమూర్తిగారికే సాధ్యమైంది. ఏ భాషా కవీశ్వరునికీ సుసాధ్యయం కాలేదు.

ఆయనకు జాతి, మత, కుల విద్వేషము లేదు. ఏ కులాన్నీ, జాతినీ ద్వేషించేవారు కాదు. సర్వమత, సర్వకుల సమ్మతుడు, పూర్వాచార పరాయణుడైనప్పటికినీ ఛాందసం ఆయనకు లేదు. అన్యులకు భగంకరమైనట్టి ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదు.

1886 సం॥ము అక్టోబర్ 29వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ఎర్రగూడెం సమీపంలోని దేవనపల్లి గ్రామంలో శ్రీ వెంకట సోమయాజులు సుబ్బసోమి దేవమ్మ దంపతులకు జన్మించారు. ఆ వేళా విశేషమేమోగాని, పండ్రెండేండ్ల వయసులోనే మహాకవి కాళిదాసు కుమార సంభవం, శ్రీ హర్షుని శృంగార నైషధం సంస్కృత కావ్యాలు చదువుతూనే తెలుగులో కవిత్వం చెప్పడం ప్రారంభించారు. క్రమంగా కావ్యాలూ, ప్రబంధాలూ, నవలలనూ, నాటికలూ, నాటకాలూ. ప్రహసనాలు, నిఘంటువులూ, శతకాలూ, అష్టకాలూ, చందో వ్యాకరణాలూ, అచ్చ తెలుగు గ్రంధాలూ ఏకాక్షర ప్రబంధాలను విశేషంగా వ్రాసారు.

ఆయన సాహసమగునవీ, ప్రాణాపాయగు సంఘటనలకు భీతిల్లు స్వభావమూ లేదు.

శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారిని ఆంధ్రరాష్ట్ర ఆస్థానకవిగా నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం తన్ను తాను గౌరవించుకుందనుటలో అతిశయోక్తి లేదు. శాస్త్రిగారిని ఎన్నో కీర్తి ప్రతిష్ఠలు, కవిసార్వభౌమ, మహా మహోపాధ్యాయ వంటి బిరుదములు తెచ్చిన గ్రంధం మహాభారతం.

శ్రీ కృష్ణ భారతం పేరిట మహాభారత గ్రంధాన్ని 64 వేల పద్యాలతో 16 సంవత్సరాలలో తెనిగింప చేసారు. పూర్వ ఆంధ్ర మహాభారత గ్రంధాన్ని నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రెగడ కవిత్రయం మూడు వందల ఏళ్ళలో 21 వేల పద్యాలతో ఆంధ్రీకరించారు.

శ్రీపాదవారి కవిత్వం సరళం, ఓ మోస్తరు తెలుగెరింగిన వారికి అవగాహనమయ్యే గ్రంధంగా రూపొందింపబడిన కారణంగా- రాష్ట్ర ప్రభుత్వం వారి అపూర్వ, అమేయ, అద్భుత కావ్యంగా భావించి గౌరవించడం సముచిత నిర్ణయమనే అస్మదీయాభిప్రాయం.

శ్రీపాదవారికి శ్రీనాధుని కవిత్వం శిరోధార్యం. ఆయన కవిత్వమంటేనే చాలు, శ్రీ పాదవారి ఆ పాద మస్తకమూ పులకించేది.

ఆయన్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ఆస్థానకవిగా నియమించడం ఆంధ్ర అధికారభాషకు గౌరవం కల్పించినట్టయింది. ఆంధ్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం.

## కవిసార్వభౌముడు

కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ, ఆంధ్రప్రదేశ్ ప్రథమ జీవితాంత ఆస్థానకవి శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి భారత, భాగవతాలను రామాయణాన్ని ఒక చేతితో తెనిగించిన ఏకైక కవి. వివిధ ప్రక్రియలలో సంస్కృతాంధ్రాలలో ద్విశతాధిక గ్రంథాలు రచించిన సారస్వతోపాసకుడు. 1926లో కృష్ణభారతం, 1947లో కృష్ణ రామాయణం. 1948లో శ్రీ కృష్ణ భాగవతం పూర్తిచేశారు. తన రచనా వ్యాసంగంలో 98 పద్య కృతులు, 32 నాటకాలు, 5 శతకాలు, 85 గద్య కృతులు, 21 విమర్శ గ్రంథాలు, 5 ప్రహసనాలు, 9 సంస్కృత గ్రంథాలు రచించి సాటిలేని మేటి కవిగా తన సత్తా చాటుకున్నారు. షేక్స్‌పియర్ 'ట్వెల్తునైట్' ఆంగ్ల నాటకాన్ని 'మోహినీమనోహర' అనే పేరుతో తెనిగించారు.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి 1866 అక్టోబర్ 29వ తేదిన తూర్పు గోదావరి జిల్లా, ఎర్రగూడెం సమీపంలోని దేవరపల్లిలో శ్రీ వెంకట సోమయాజులు, సుబ్బసోమిదేవమ్మ దంపతులకు జన్మించారు. పన్నేండేళ్ళ వయసులోనే మహాకవి కాళిదాసు 'కుమార సంభవం', శ్రీహర్షుని 'శృంగార నైషధం' కావ్యాలు సంస్కృతంలో చదువుతున్నప్పుడే తెలుగులోనూ కవిత్వం చెప్పడం ప్రారంభించి క్రమంగా కావ్యాలు, ప్రబంధాలు, నవలలు, నాటకాలు, ప్రహసనాలు, నిఘంటువులు, శతకాలు, అష్టకాలు, చందో వ్యాకరణాలు, చిత్ర బంధ, గర్భ కవిత్వం, అచ్చ తెనుగు, ఏకాక్షర ప్రబంధాలు, నిరోష్టాలు ఇత్యాది రచనలెన్నో అలవోకగా చేసారు. 'నాకు జాతిమత విద్వేషం లేదు, సర్వమత సమ్మతుడనని చెప్పగలను. పూర్వాచార పరాయుణుడనైనను కాలమును బట్టి సమయోచితంగా ప్రవర్తింతును. స్త్రీ విద్య నా కిష్టమే కానీ బి.ఎ., ఎం.ఎలు చదివి ఉద్యోగం చేయుట సమ్మతం కాదు. సాధ్యమయినంతవరకు సత్యమును మీఠి ప్రవర్తించను, నేనిదివరకు ఇతరులకు భంగకరమగు నెట్టి యసత్యము నాడలేదని చెప్పగలుగు తున్నాను... నాకు లౌకికోక్తులు, కపటోక్తులు పనికిరావు. ఉన్నదున్నట్లు మాట లాడుటయే సరయని నా మతము. నన్ను వెఱ్ఱివాడనియందురు. నేనొకప్పుడు సాహసంగా ప్రవర్తింతును. అది ప్రాణాపాయమగునని జంకను'... అని ఒక రేడియో ప్రసంగంలో తన జీవిత దృక్పథాన్ని శాస్త్రిగారు స్పష్టం చేశారు.

శ్రీపాద వారికి ఆస్థానకవి, అఖండ కీర్తి గౌరవ ప్రతిష్ఠలు, కవి సార్వభౌమ, మహామహోపాధ్యాయ, గండపెండేరం ఇత్యాది బిరుదులు బహుమతులు తెచ్చి పెట్టిన బృహత్ రచన శ్రీకృష్ణ భారతం.

*(తరువాయి 7వ పేజీలో)*